# హగ్గయి 2వ అధ్యాయము

1 ఏడవ నెల యిరువది యొకటవ దినమున యెహోవా వాక్కు ప్రవక్తయగు హగ్గయికి ప్రత్యక్షమై సెలవిచ్చిన
దేమనగా 2- నీవు యూదాదేశపు అధికారియగు షయల్తీయేలు కుమారుడైన జెరుబ్బాబెలుతోను ప్రధాన యాజకుడగు
యెహోజాదాకు కుమారుడైన యెహోషువతోను శేషించిన జనులతోను ఇట్లనుము3- పూర్వకాలమున ఈ
మందిరమునకు కలిగిన మహిమను చూచినవారు మీలో ఉన్నారు గదా; అట్టివారికి ఇది ఎట్టిదిగా కనబడుచున్నది?
దానితో ఇది ఎందునను పోలినది కాదని తోచుచున్నది గదా. 4 అయినను యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా -
జెరుబ్బాబెలూ, ధైర్యము తెచ్చుకొమ్ము; ప్రధాన యాజకుడగు యెహోజాదాకు కుమారుడవైన యెహోషువా, ధైర్యము
తెచ్చుకొమ్ము; పని జరిగించుడి; నేను మీకు తోడుగా ఉన్నాను; ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా
వాక్కు. 5 మీరు ఐగుప్తుదేశములో నుండి వచ్చినప్పుడు నేను మీతో చేసిన నిబంధన జ్ఞాపకము చేసికొనుడి; నా
ఆత్మ మీ మధ్యన ఉన్నది గనుక భయపడకుడి. 6 మరియు సైన్యములకు అధిపతియగు యెహోవా
సెలవిచ్చునదేమనగా- ఇక కొంతకాలము ఇంకొకమారు ఆకాశమును భూమిని సముద్రమును నేలను నేను
కంపింపజేతును. 7 నేను అన్యజనులనందరిని కదలింపగా అన్యజను లందరియొక్క యిష్టవస్తువులు తేబడును;
నేను ఈ మందిరమును మహిమతో నింపుదును; ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు. - 8 వెండి
నాది, బంగారు నాది, ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు. 9- ఈ కడవరి మందిరము యొక్క
మహిమ మునుపటి మందిరము యొక్క మహిమను మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా
సెలవిచ్చుచున్నాడు. ఈ స్థలమందు నేను సమాధానము నిలుప ననుగ్రహించెదను; ఇదే సైన్యములకు అధిపతియగు
యెహోవా వాక్కు. 10 మరియు దర్యావేషు ఏలుబడియందు రెండవ సంవత్సరము తొమ్మిదవనెల యిరువది
నాల్గవ దినమున యెహోవా వాక్కు ప్రవక్తయగు హగ్గయికి ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా 11- సైన్యములకు
అధిపతియగు యెహోవా ఈలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు- యాజకుల యొద్ద ధర్మశాస్త్ర విచారణ చేయుము. 12
ఒకడు ప్రతిష్ఠితమైన మాంసమును తన వస్త్రపు చెంగున కట్టుకొని, తన చెంగుతో రొట్టెనైనను వంటకమునైనను
ద్రాక్షారసమునైనను తైలమునైనను మరి ఏవిధమగు భోజనపదార్థమునైనను ముట్టినయెడల, ఆ ముట్టినది
ప్రతిష్ఠితమగునా? యని యాజకులనడుగగా వారు కాదనిరి. 13 శవమును ముట్టుటవలన ఒకడు అంటుపడి
అట్టివాటిలో దేనినైనను ముట్టిన యెడల తాను ముట్టినది అపవిత్రమగునాయని హగ్గయి మరల నడుగగా యాజకులు
- అది అపవిత్రమగు ననిరి. 14 అప్పుడు హగ్గయి వారికీలాగు ప్రత్యుత్తరమిచ్చెను- ఈ ప్రజలును ఈ జనులును
నా దృష్టికి ఆలాగుననేయున్నారు; వారు చేయు క్రియలన్నియు వారచ్చట అర్పించునవియన్నియు నా దృష్టికి
అపవిత్రములు; ఇదే యెహోవా వాక్కు. 15- ఈ రాతిమీద రాయియుంచి యెహోవా మందిరము కట్టనారంభించినది
మొదలుకొని ఆ వెనుక మీకు సంభవించినదానిని ఆలోచన చేసికొనుడి. 16 నాటనుండి యొకడు ఇరువది కుప్పల
కంకులు వేయగా పది కుప్పలంత ధాన్యమే తేలుచున్నది; తీసికొనవలెనని ఏబది కొలల తొట్టియొద్దకు ఒకడు
రాగా ఇరువది కొలలు మాత్రమే దొరకును. 17 తెగులుతోను కాటుకతోను వడగండ్లతోను మీ కష్టార్జితమంతటిని

నేను నాశనము చేసియున్నాను; అయినను మీలో ఒకడును తిరిగి నా యొద్దకు రాలేదు; ఇదే యెహోవా వాక్కు.
18 మీరు ఆలోచించుకొనుడి. ఇంతకుముందుగా తొమ్మిదవ నెల యిరువది నాలుగవ దినమునుండి, అనగా
యెహోవా మందిరపు పునాదివేసిన నాటనుండి మీకు సంభవించిన దానిని ఆలోచించు
కొనుడి. 19 కొట్లలో ధాన్యమున్నదా? ద్రాక్షచెట్లయినను అంజూరపు చెట్లయినను దానిమ్మచెట్లయినను
ఒలీవచెట్లయినను ఫలించకపోయెను గదా. అయితే ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. 20మరియు
ఆ నెల యిరువది నాలుగవ దినమున యెహోవా వాక్కు హగ్గయికి మరల ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా 21 –
యూదాదేశపు అధికారియగు జెరుబ్బాబెలుతో ఇట్లనుము– ఆకాశమును భూమిని నేను కంపింపజేయుచున్నాను. 22
రాజ్యముల సింహాసనములను నేను క్రింద పడవేతును; అన్యజనుల రాజ్యములకు కలిగిన బలమును నాశనము
చేతును; రథములను వాటిని ఎక్కిన వారిని క్రింద పడవేతును; గుఱ్ఱములును రౌతులును ఒకరి ఖడ్గముచేత
ఒకరు కూలుదురు. 23 నా సేవకుడవును షయల్తీయేలు కుమారుడవునైన జెరుబ్బాబెలూ, నేను నిన్ను ఏర్పరచుకొని
యున్నాను గనుక ఆ దినమున నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను గనుక ఆ దినమున నేనునిన్ను తీసికొని ముద్ర
యుంగరముగా చేతును; ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు.

# Haggai 2

1 In the seventh month, in the one and twentieth day of the month, came the word of the LORD by the prophet Haggai, saying,

2 Speak now to Zerubbabel the son of Shealtiel, governor of Judah, and to Joshua the son of Josedech, the high priest, and to the residue of the people, saying,

3 Who is left among you that saw this house in her first glory? and how do ye see it now? is it not in your eyes in comparison of it as nothing?

4 Yet now be strong, O Zerubbabel, saith the LORD; and be strong, O Joshua, son of Josedech, the high priest; and be strong, all ye people of the land, saith the LORD, and work: for I am with you, saith the LORD of hosts:

5 According to the word that I covenanted with you when ye came out of Egypt, so my spirit remaineth among you: fear ye not.

6 For thus saith the LORD of hosts; Yet once, it is a little while, and I will shake the heavens, and the earth, and the sea, and the dry land;

7 And I will shake all nations, and the desire of all nations shall come: and I will fill this house with glory, saith the LORD of hosts.

8 The silver is mine, and the gold is mine, saith the LORD of hosts.

9 The glory of this latter house shall be greater than of the former, saith the LORD of hosts: and in this place will I give peace, saith the LORD of hosts.

10In the four and twentieth day of the ninth month, in the second year of Darius, came the word of
the LORD by Haggai the prophet, saying,

11Thus saith the LORD of hosts; Ask now the priests concerning the law, saying,

12If one bear holy flesh in the skirt of his garment, and with his skirt do touch bread, or pottage, or
wine, or oil, or any meat, shall it be holy? And the priests answered and said, No.

13Then said Haggai, If one that is unclean by a dead body touch any of these, shall it be unclean? And
the priests answered and said, It shall be unclean.

14Then answered Haggai, and said, So is this people, and so is this nation before me, saith the LORD;
and so is every work of their hands; and that which they offer there is unclean.

15And now, I pray you, consider from this day and upward, from before a stone was laid upon a stone
in the temple of the LORD:

16Since those days were, when one came to an heap of twenty measures, there were but ten: when
one came to the pressfat for to draw out fifty vessels out of the press, there were but twenty.

17I smote you with blasting and with mildew and with hail in all the labours of your hands; yet ye
turned not to me, saith the LORD.

18Consider now from this day and upward, from the four and twentieth day of the ninth month, even
from the day that the foundation of the LORD's temple was laid, consider it.

19Is the seed yet in the barn? yea, as yet the vine, and the fig tree, and the pomegranate, and the olive
tree, hath not brought forth: from this day will I bless you.

20And again the word of the LORD came unto Haggai in the four and twentieth day of the month,
saying,

21Speak to Zerubbabel, governor of Judah, saying, I will shake the heavens and the earth;

22And I will overthrow the throne of kingdoms, and I will destroy the strength of the kingdoms of the
heathen; and I will overthrow the chariots, and those that ride in them; and the horses and their riders
shall come down, every one by the sword of his brother.

23In that day, saith the LORD of hosts, will I take thee, O Zerubbabel, my servant, the son of
Shealtiel, saith the LORD, and will make thee as a signet: for I have chosen thee, saith the LORD of
hosts.